జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం



బుధవారం | 5 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 4

# పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీ : ఎమ్మెల్యే రాగమయి

- **ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే**



**సత్తుపల్లి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):** పేదవాడి సొంత ఇంటికలను నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తక్కువ కాలంలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, నిర్మాణాన్ని కూడా పూర్తి చేసిన ఇంటిని ఆమె మంగళవారం ప్రారంభించినారు. పట్టణంలోని అంబేద్కర్ నగర్ మూడవ వార్డుకు చెందిన బిల్లా నాగేశ్వరరావు, కుమారి దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాన్ని

మిగతా 2 లో...



## నవంబర్ 6న పత్తి కొనుగోలు
# స్లాట్ బుకింగ్ చేసుకోవద్దు

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

- **గురువారం నాడు మార్కెట్ యార్డుకు పత్తి తీసుకొని రావద్దు**
- **ఖమ్మం జిల్లాలో 242 మంది రైతుల నుంచి 478 మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు**
- **పత్తి కొనుగోలుపై మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిన్నింగ్ మిల్ యాజమాన్యం, సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** నవంబర్ 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.కలెక్టరేట్ లో మంగళవారం పత్తి కొనుగోలు పై మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిన్నింగ్ మిల్ యాజమాన్యం, సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 242 మంది రైతుల నుంచి 478 మెట్రిక్ టన్నుల పత్తి ఇప్పటి వరకు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. నాణ్యమైన పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు గురువారం నవంబర్ 6వ తేదీన

మిగతా 2 లో...



# లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు..

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**రఘునాథపాలెం, ప్రజాజ్యోతి :** చిమ్మపూడి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండ మైజేషన్ ద్వారా అలాట్ చేసిన అదనపు కలెక్టర్ ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా లబ్ధిదారులకు కేటాయింపు చేశామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసి మాట్లాడుతూ, నేడు జరిగిన అలాట్ మెంట్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో నిర్మించిన 48 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలోనే లబ్దిదారుల ఎంపిక పూర్తి చేశామని, ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్ధిదారులకు

మిగతా 2 లో...


# ఈనెల 15న ప్రత్యేక లోక్ అదాలత్ : జడ్జి మారగాని



**సత్తుపల్లి, నవంబర్ 4 (ప్రజాజ్యోతి):** నవంబర్ 15వ తారీఖున ప్రత్యేక లోక్ అదాలత్ ఉంటుందని 6వ జిల్లా అదనపు న్యాయమూర్తి మారగాని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం సత్తుపల్లి పరిధిలోగల పోలీస్ అధికారులతో సమావేశాన్ని కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజికి అనుకూలంగా ఉన్నా కేసులు యాక్సిడెంట్, మ్యాట్రిమోనీ, ఎన్ ఐ యాక్ట్, సివిల్, బ్యాంక్ రికవరీ సెక్యూరిటీ కేసులు రాజీచేయాలని పోలీస్ అధికారులకు ఆయన సూచించారు. రాజీ చేయటం వలన వ్యయ ప్రయాస, సమయం ఆదా అవుతాయని, ఎంత ఎక్కువ అవకాశం ఉంటే అన్ని కేసులు రాజకీయాలని వారికి తెలియజేశారు. రాజీ మార్గానికి మించింది లేదని, ప్రతి అధికారి లోక్ అదాలత్ లో రాజి చేపించాలని కోరారు. ఆయన వెంట సీనియర్ సివిల్ జడ్జి ఎస్.కె మీరా సాహెబ్ ఖాసీం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుమబాల, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ లావణ్య, బార్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది న్యాయవాదులు ఉన్నారు.

## ప్రభుత్వ అనుమతులతో ప్రజలకు
# మెరుగైన వైద్య సేవలు అందించాలి..

- **జిల్లా వైద్యాధికారి రామారావు..**



**తల్లాడ, నవంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్ ):** ప్రజలకు సేవలు అందించేందుకు ప్రభుత్వం కల్పించిన అన్ని అనుమతులతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డి ఎం అండ్ హెచ్ ఓ డి .రామారావు అన్నారు. మంగళవారం డిఎంహెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడలో శ్రీ సాయి బాలాజీ నర్సింగ్ హోమ్ ను. ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ ను హాస్పటల్ నిర్వహణకు ప్రభుత్వ అనుమతులతో కూడినఅవసరమైన అన్ని సర్టిఫికెట్లను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రజలకు మరుగైన వైద్య సేవలు అందించాలని , సీజనల్ వ్యాధుల ప్రభలుతున్న తరుణంలో జాగ్రత్తలు పాటించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఆయన వెంట డాక్టర్ మహేష్, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల సూపర్వైజర్ కే. పెద్ద పుల్లయ్య, పలువురు సిబ్బంది ఉన్నారు.

# సునీతమ్మ గెలుపుతోనే మాగంటి గోపీనాథ్ కి నిజమైన నివాళులు : మాజీ ఎంపీ నామ

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు





**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో వెంగళరావు డివిజన్ ఎన్నికల ఇన్చార్జి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తో కలిసి బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు విస్తృతంగా పర్యటించారు. అందరికీ ఆత్మీయుడిగా మెలుగుతూ సేవలందించిన స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మ విజయాన్ని ఆకాంక్షిస్తూ వెంగళరావు డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. సునీతమ్మ గెలుపుతోనే మాగంటి గోపీనాథ్ కి నిజమైన నివాళులు,అని నామ అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా వెంగళరావు డివిజన్ కార్పొరేటర్ దేదీప్య రావు కార్యాలయంలో మాజీ ఎంపీ నామ, ఎంఎల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యే డా.సంజయ్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఉప ఎన్నికల ప్రచార వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్‌కు మద్దతు కూడగడుతూ పలువరు ప్రముఖులను కలిశారు. గోపీనాథ్ ప్రజల మధ్య కలిసిపోయి పనిచేసిన నాయకుడని, ఆయన సేవా విలువలను సునీతమ్మ ముందుకు తీసుకెళ్తున్నందుకు ప్రజలు ఆశీర్వాదాలు అందించాలని నామ కోరారు. బిఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందేలా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం మరింత ముమ్మరం చేయాలని సూచించారు. ఈ ఉప ఎన్నికలో ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉందని, సునీతమ్మ గెలుపు తథ్యమని నామ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నేతలు తాళ్లూరి జీవన్ కుమార్, బెల్లం వేణుగోపాల్, వెంగళరావు డివిజన్ సొసైటీ మాజీ అధ్యక్షులు కేతినేని రామారావు, మంచిరెడ్డి బంటి,స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీ :: ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి... )

ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట ఇస్తే కట్టుబడి ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వం అని, మంజూరు చేసిన తక్కువ కాలంలోనే నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నందుకు ఆ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన గృహప్రవేశ సందర్భంగా, కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండాలని వారిని అభినందించారు. పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమాలతో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## చిమ్మపూడి గ్రామంలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి... )

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఏ లబ్దిదారుడికి ఏ నెంబర్ ఇండ్లు కేటాయించాలనే అంశం పూర్తి పారదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా ఆన్ లైన్ ద్వారా కేటాయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ వహీద్, ఈడిఎం దుర్గా ప్రసాద్, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నవంబర్ 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దు

(మొదటి పేజీ తరువాయి... )

బంద్ పాటిస్తున్న నేపథ్యంలో రైతులు యాప్ లో నవంబర్ 6వ తేదీన పత్తి అమ్మకం కోసం సిసిఐ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని , అదే విధంగా ఖమ్మం,ఏన్కూరు మార్కెట్ యార్డులకు పత్తి తీసుకొని రావద్దని రైతులను కోరారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహరావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బి. గంగారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ లు, కాటన్ అసోసియేషన్ ప్రతినిధులు, సీసీఐ ప్రతినిధులు,వ్యవసాయ శాఖ ఏడిఏ వాసవి రాణి, ఆరెంపుల జి.ఆర్.ఆర్.కాటన్ ఇండస్ట్రీస్ గోడవర్తి శ్రీనివాస్, తిరుమలాయ పాలెం శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ మిల్ కృష్ణమూర్తి, తల్లాడ స్టేబుల్ రిచ్ కాటన్ ఇండస్ట్రీస్ దర్గయ్య, మధిర మంజిత్ కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ రాందేవ్ శర్మ, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సోయం కుటుంబానికి అండగా మధుబాబు



**సత్తుపల్లి నవంబర్04(ప్రజాజ్యోతి )** గంగారం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన ) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు ) గంగారం గ్రామంలో గల సోయం రాజారావు ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి చేయూతగా ఉండేందుకు మధుబాబు 50 కేజీల బియ్యాన్ని యూత్ సభ్యుల ద్వారా వారికి మంగళవారం అందించారు. ఈ విధంగా నిరుపేదలైన కుటుంబాలకు మధుబాబు అందిస్తున్న సేవలు గురించి గ్రామాల్లోని ప్రతి ఒక్కరు ప్రశంసలు అందిస్తూ, అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమాలు మధుబాబు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## కుర్నవల్లిలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

- హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య..



**తల్లాడ, నవంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామ రైతు వేదిక వద్ద రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. తల్లాడ మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య హాజరై పలు సూచనలు చేశారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకుభూసార పరీక్షల అవసరాన్ని,భూసార పరీక్షల ఆధారంగా వివిధ పంటలలో పోషకాల సమతుల్యత ప్రాముఖ్యతను, పామ్ ఆయిల్ సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య రైతులతో భూసార పరీక్షల ఫలితాలను వివరిస్తూ భూసార ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి గా, సత్తుపల్లి వ్యవసాయ అధికారి స్వరూప రాణి, భూసార పరీక్షా బాలప్రకాశ్, వ్యవసాయ అధికారి రామారావు,వ్యవసాయ అధికారి తల్లాడ మండల వ్యవసాయ అధికారి తాజుద్దీన్, తల్లాడ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, కుర్నవల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సమైక్యతకు వేదికగా వనభోజనాలు ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి నవంబర్04(ప్రజాజ్యోతి):** సమైక్యతకు వేదికగా వనభోజనాలు ఉంటాయని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కార్తీక మాసం సందర్భంగా పద్మశాలీలు వనభోజనా వేడుకను మెట్ట ఆంజనేయస్వామి గుడి వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ కలిసి ఒక వేదికగా వనభోజనాలు ఏర్పాటు చేసుకోవడం వలన సుఖ సంతోషాలతో ఉంటారని, పలు విషయాలు పై చర్చించుకుంటారని, ఏమైనా సమస్యలు ఉన్న పరిష్కరించే అవకాశం ఉంటుందని, కుటుంబంలోని చిన్న ,పెద్ద అందరూ కలిసి భోజనాలు అందరితో చేయటం వలన ఎంతో ఆనందంగా ఉంటుందని అన్నారు. అందరూ ఒక తాటిపై వచ్చి సంతోషంగా గడపటం గొప్ప విషయం అని తెలియజేశారు. ఆమె వెంట పద్మశాలీలు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## రైతులను ఆదుకోవాలి....

- పంట నష్టం పరిహారం అందజేయాలి...సీపీఎం



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** మొంథ తుఫానుకు తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఎం పాలేరు డివిజన్ నాయకుడు భూక్య నాగేశ్వరరావు అధికారులను విజ్ఞప్తి చేశారు.అకాల వర్షంకు దెబ్బతిన్న మొక్కజొన్న,మిర్చి,వరి,పత్తి పంటలను పరిశీలించేందుకు అధికారులు మండలంలోని పిట్టల వారి గూడెం,తనగంపాడు,కస్నా తండాకు మంగళవారం వచ్చిన పాలేరు నియోజకవర్గ వ్యవసాయ అధికారి అపర్ణ,ఖమ్మం రూరల్ మండల వ్యవసాయ అధికారి ఉమా నగేష్‌తో నాగేశ్వరరావు మాట్లాడారు.చేతికి వచ్చిన పంట వర్షం పాలు కావడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని,వర్షం దెబ్బకు పంట మొత్తం నష్టపోయిందని,ఎకరాకు 50 వేల నుంచి లక్ష రూపాయలు వరకు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎకరాకు పాతికవేల రూపాయలకు తగ్గకుండా నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన అధికారులు నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు అవిరేణి గురవయ్య,శీలం రామయ్య,గడ్డిపోగుల పాపారావు,బెడదల వెంకటేశ్వర్లు,చెక్కల బాలకృష్ణ పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలి

- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- విద్యార్థుల హజరు శాతంపై దృష్టి పెట్టాలి
- ప్రభుత్వ విద్యా సంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, సమస్యలపై సమీక్షించిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా పని చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలపనితీరుపై ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత శాఖల అధికారులు,కెజిబివి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్స్, కాంప్లెక్ హెడ్ మాస్టర్ లు, ఎం.ఈ.ఓ లతో సమీక్షించారు.ఎఫ్.ఆర్.ఎస్,అపార్, ఆధార్ కార్డు, పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధత, తదితర అంశాలపై ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు చాలా కీలకమని, జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల నుంచి 10వ తరగతి, ఇంటర్ చదివే పిల్లలు రాబోయే పబ్లిక్ పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వారానికి రెండుసార్లు ఫోన్ చేసి పిల్లల చదువుపై ఫాలో అప్ చేయాలని అన్నారు.విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారు పరిశీలించి, అందులో వారికి అవసరమైన మేర అదనపు శిక్షణ అందించాలని, ముఖ్యమైన పాఠ్యాంశాలను అనేక సార్లు బోధిస్తూ పాస్ అయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని, ప్రతి క్యాటగిరి లోని విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్లకు సూచించారు.ఉపాధ్యాయులు,సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ లో వంద శాతం నమోదయి, హాజరు వేయాలని, విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ పెట్టాలని, గైర్హాజరవుతున్న విద్యార్థులను ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు.ప్రతి విద్యార్థికి అపార్ నెంబర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఇందుకు గల సమస్యలు గుర్తించి,త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తెలిపారు. యుడైస్ పోర్టల్ లో నమోదైన ప్రతి విద్యార్థి వివరాలు నమోదు చేయాలన్నారు. మండల విద్యాధికారులు సమర్థవంతంగా పర్యవేక్షణ చేయాలన్నారు.మండలవారిగా,విద్యాసంస్థల వారిగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం సమీక్ష చేసి, హాజరు శాతం 90 శాతానికి ఎక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ప్రిన్సిపాళ్లు ఎవరి విధులు వారు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు,గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి,మండల విద్యాశాఖ అధికారులు,కేజీబివి ప్రత్యేక అధికారులు, కళాశాల ప్రిన్సిపల్స్,విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 6న మాజీ వార్డ్ మెంబర్ అచ్చమ్మ సంస్మరణ సభ..



**తల్లాడ, నవంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్):** ఈనెల ఆరవ తేదీన గురువారం తల్లాడ మండలం లోని నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ రెడ్డెం అచ్చమ్మ దశదిన కర్మ సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు ఆమె కుమారులు రెడ్డెం రామకృష్ణారెడ్డి, నారాయణ రెడ్డి తెలిపారు. 2004 సంవత్సరంలో నారాయణపురం గ్రామపంచాయతీ వార్డు మెంబర్ గా విజయం సాధించి స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. వార్డులోని నూతన రహదారులు ఏర్పాటు, వీధి లైట్లు, డ్రైనేజీ తదితర సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. సంస్మరణ సభ గ్రామంలో నిర్వహిస్తున్నామని, ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు.

## మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కరించండి...సీపీఎం



**ఖమ్మం రూరల్ ప్రజాజ్యోతి :** నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీలో సమస్యలు తాండవం చేస్తున్నాయని,వెంటనే పరిష్కరించాలని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు.మున్సిపాలిటీలో సమస్యల పరిష్కరించాలని కోరుతూ పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం ఖమ్మం కార్పోరేషన్ కార్యాలయంలోని సుడా ప్లానింగ్ అధికారికి అందజేశారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో వర్షం వస్తే రోడ్లు గుంతల మాయమై,రోడ్ల వెంట బురద ఉంటూ, డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.వీధిలైట్లు సరిగా వెలగడం లేదని,అక్టోబర్, నవంబర్ మాసాల్లో కూడా వర్షాల పడటంతో సీజనల్ వ్యాధులు,అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గ్రామాల్లో ఫాగింగ్ చేయించాలని కోరారు.ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి నివాసాల్లో ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఖాళీ ప్రదేశాల్లో చెత్తను తొలగించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ప్లానింగ్ అధికారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నందిగామ కృష్ణ,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,గోగుల శ్రీనివాసరావు,బైరు సత్యనారాయణ,జింక బాలరాజు, నాగాటి రాంబాబు, దగ్గుపాటి వైకుంఠం, దుండిగల వెంకటేశ్వర్లు, శానం వీరబాబు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కళ ఉత్సవ్ పోటీలకు తెల్దారుపల్లి విద్యార్థిని నేహా ఎంపిక...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఈనెల 6,7 తేదీల్లో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన జి.నేహా అనే పదవ తరగతి విద్యార్థిని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది.జిల్లా విద్యాశాఖ మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్-2025 పోటీల్లో నేహా జిల్లా స్థాయి విజువల్ ఆర్ట్స్ 2డీ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా నేహా పర్యావరణం-పరిరక్షణ అనే అంశంపై గీసిన చిత్రంతో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శాంతి సుధా తెలిపారు.ఈ సందర్భంగా నేహా ను,విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత తనదైన శైలిలో వెలికి తీస్తున్న ఆర్ట్ టీచర్ పాము నాగేశ్వరరావును గ్రామస్తులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.వారిని అభినందించిన వారిలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సుధా,గ్రామ పెద్దలు తమ్మినేని కోటేశ్వరరావు,విజయలక్ష్మి,మాజీ సర్పంచ్ సిద్దినేని కోటయ్య,సీపీఎం నాయకులు జక్కంపూడి కృష్ణ,దరిపల్లి కోటయ్య,యల్లంపల్లి నాగయ్య,మడిపల్లి వెంకన్న,మల్లెబోయిన రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువతికి అండగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** నిరుపేద కుటుంబానికి చేయూతనిచ్చి మానవత్వం చాటుకున్నారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల బారుగూడెం 18వ డివిజన్ కు చెందిన మున్సిపల్ కార్మికుడు గుద్దటి దండోరా కుమార్తె కవిత, ఇటీవల ఓ రోడ్డు ప్రమాదానికి గురై కుడి చేయి విరిగిపోయి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేయించుకొని బారుగూడెం లోని వారి స్వగృహానికి రాగా. స్థానిక కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ దృష్టికి తీసుకురాగా, ఆ యువతి స్వగృహానికి వెళ్లి, ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని తన వంతు సాయంగా 5000 రూపాయలు అందించారు. ఆమెకు మనోధైర్యం చెప్పి, కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ కొంపల్లి మహేష్ ఎన్ పి చారి, మాజీ సర్పంచ్ పల్లెర్ల పండు, స్థానిక కాంగ్రెస్ నాయకులు మారబోయిన అజయ్ కుమార్, ఎన్నబోయిన లక్ష్మీనారాయణ, బొడ్డు మల్లేశం, ఎన్నబోయిన నాగరాజు, కుటుంబరావు, కోటయ్య, అంజయ్య, పరమేష్, సాయి, వెంపటి వెంకన్న, సురేష్ రెడ్డి, శేష్ రెడ్డి, భద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిచర్ల సాయివివేక్ కు నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్....

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ వెంకటసుధానగర్ 29 వ డివిజన్ కి చెందిన మొగిలిచర్ల.సాయి వివేక్ (16), అనారోగ్య సమస్యల కారణంగా మంగళవారం తుదిశ్వాస విడిచారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ వారి స్వగృహం కి వెళ్లి సాయివివేక్ కి ఘన నివాళులర్పించారు. దహన సంస్కారాల ఖర్చుల కోసం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న,సుంకర రమేష్, కల్లెం శేష్ రెడ్డి,భద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



## సీతారామ ప్రాజెక్టు మా బతుకులు నింపేనా

- గంపడాశతో భరణిపాడు రైతులు



**వేంసూరు :నవంబర్ 4 ప్రజాజ్యోతి** సీతారామ ప్రాజెక్టు పనులు శర వేగంతో ప్రారంభమయ్యాయి ఇది మండలంలో చాలా ఎకరాలకు నీళ్లు ఇవ్వనుంది దీని మీద చాలా ఆశతో రైతులు ఎదురుచూస్తున్నారు మరి ముఖ్యంగా భరణి పాడు గ్రామంలో సన్న చిన్న కారు రైతులు ఎక్కువగా వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు . ఇప్పుడు ఈ ప్రాజెక్టు వలన మా జీవితాలలో వెలుగులు నిండుతాయని చాలా ఎకరాలు సాగులోకి వస్తాయని గ్రామస్తులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు . భరణిపాడు గ్రామంలో సుమారు 90 ఎకరాలు ప్రభుత్వం వారు యస్ సి. బి సి కులాలకు ఇచ్చింది అప్పటి నుండి వీటికి సరైన సాగులేదు వర్షదారం కావటంతో చాలా సందర్భాలలో పంటలు ఎండిపోయే పరిస్థితి ఎక్కువగా ఉండేది ఇప్పుడు ఈ ప్రాజెక్టు మూలాన తమ పొలాలు సాగులోకి వస్తాయని రైతులు భావిస్తున్నారు గత వారం నుండి సర్వే పనులు జరుగుచున్నవి . దయచేసి ప్రభుత్వం వారు ఇచ్చిన 90 ఎకరాలకు నీటి సరఫరా జరిగే విధంగా చూడాలని రైతులు అధికారులను కోరుతున్నారు

## కల్లూరు మండలంలో సబ్ కలెక్టర్ పర్యటన

- రైతుల గోస కొరకు మొగ్గు చూపించిన కలెక్టర్..



**కల్లూరు నవంబర్ 04 ప్రజా జ్యోతి** రైతులు ఆరుకాలం పండించిన పంటను ఎంతో శ్రమతో చమటోడ్చి వడ్డీలకు పెట్టుబడును తీసుకొని వచ్చి అవి సరి పోక పుస్తెలు సైతం తాకట్టు పెట్టి వరి పండించారు పంట కోతకు కు వచ్చే తరుణంలో మోంధా తుఫాను పంటలను ధ్వంసం చేసి విధ్వంసాన్ని సృష్టించి రైతాంగ కష్టాన్ని వర్షార్పణ రూపంలో పంటలను నిండా ముంచి రైతులను అప్పుల పాలు చేసింది. కౌలు రైతుల బాధలను వర్ణాతీతంగా మారి రైతులను కుదేలు చేసింది ఇట్టి విషయంపై కల్లూరు సబ్ కలెక్టర్, కల్లూరు తహసిల్దార్ పులి సాంబశివుడు, కల్లూరు మండల పరిధిలోని ఎర్రబోయిన పల్లి గ్రామ రైతుల కల్లాల ప్రాంతాన్ని పరిశీలించి రైతు గోసను అర్థం చేసుకొని మండల వ్యాప్తంగా పర్యటనకు ప్రణాళిక సిద్ధం చేశారు. దీనిలో భాగంగా రైతులు పెట్టిన పెట్టుబడులు శ్రమ ఇతర వాటిపై పెట్టిన రైతుల కోసం సబ్ కలెక్టర్ వివరించారు. ఇట్టి విషయంపై మంచి మనసుతో రైతుల కష్టాన్ని శ్రమను పాట్లను తెలుసుకొని నీ నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తానని రైతులకు చెప్పడంతో వ్యవసాయ రైతులు ఆనందానీ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోట్రు అర్జున్ రావు, బత్తుల రాము రైతులు అధికార యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హ్యాండ్స్, రీచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ భారీ ర్యాలీ

- పాల్గొన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు
- ముఖ్య అతిథులుగా తహశీల్దార్ రవికుమార్, ఎంపీడీవో జశ్వంత్ కుమార్ ,మండల వైద్యాధికారి సాయికుమార్, ఎస్సైలు నాగారాజు, శ్రీదివ్య,గ్లోబల్ రెయిన్ , జేవీఆర్ కళాశాలల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్





**పాలేరు ఆర్సి నవంబర్ 04 ప్రజా జ్యోతి** కూసుమంచి మండల కేంద్రంలో మంగళవారం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్,రీచ్ ఫౌండేషన్ ఆధర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులతో జాతీయ జెండాలు చేతబూని భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిస కావొద్దని పిలుపునిచ్చారు. కూసుమంచి సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోతహశీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ కు బానిస కావద్దు జీవితం నాశనం చేసుకోవద్దు అని సూచించారు. ముఖ్యంగా తెలిసి తెలియని వయసులో డ్రగ్స్ మహమ్మారిన పడి జీవితం కొందరు నాశనం చేసుకోవడం చూడడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల సమాజంలో విలువలు కోల్పోవడంతో పాటు, సామాజిక స్పృహ కోల్పోయి, తల్లిదండ్రులను సమాజంలో తల ఎత్తుకోలేనంత ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఎంపీడీవో జశ్వంత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. ఎస్.ఐ. నాగారాజు మాట్లాడుతూ డ్రగ్స్ సమాచారం ఏదైనా ఉన్నా సమీప పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్ అలవాటుగా అయి వ్యసనంగా మారుతుందన్నారు. తనిఖీలలో డ్రగ్స్ దొరికితే తప్పకుండా కేసు నమోదు చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. విద్యార్థులతో నో డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సాయికుమార్, గ్లోబల్ రెయిన్ , జేవీఆర్ కళాశాలల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్, ప్రగతి విద్యాలయం కరస్పాడెంట్ కొక్కిరేణి సీతారాములు, కూసుమంచి ఉన్నత పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయురాలు జుబేదా బేగం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ , లెక్చరర్స్, ఆర్గనైజర్స్ బండారుపల్లి సాయికుమార్ ,గంజి ఉదయ్,రాజేష్ ,రవీందర్,నరేందర్,వంశీ ,నాగరాజు,వినోద్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య చేసిన దుండడుగులను కఠినంగా శిక్షించాలి




**చింతకాని ప్రజా జ్యోతి** అధికార కాంగ్రెస్ పార్టీ అత్య రాజకీయాలను ప్రోత్సహిస్తుందని సిపిఎం సామినేని రామారావు హత్య చేసిన కాంగ్రెస్ గుండాలను అరెస్టు చేయాలి అని సిపిఎం నాయకులు చింతకాని మండల లో ర్యాలి తో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము వత్సవాయి జానకి రాములు గడ్డం కోటేశ్వరరావు ఆలస్యం రవి బల్లి వీరయ్య తోటకూరి వెంకట నరసయ్య యజ్ఞ నారాయణ దొడ్డ చంద్రరావు నక్కన బోయిన శాంతా రావు దేశ బోయిన ఉపేందర్ షేక్ మౌలా మాదినేని రవి కాటబత్తిని వీరబాబు ఓబీనబోయిన అచ్చయ్య బయ్య శ్రీను బాలాజీ రామకోటయ్య రామలింగం నమ్మక కృష్ణమూర్తి మడుపల్లి కిరణ్ జల్లే పుల్లయ్య అన్ని గ్రామాల శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి ఎంపీ రఘురాం రెడ్డికి ఆహ్వానం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి రావలసిందిగా కోరుతూ ఆ చిత్రం బాధ్యులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని ఆహ్వానించారు. చిత్ర దర్శకులు వేముగంటి, ఖమ్మం నగరానికి చెందిన ఈ మూవీ మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్ మంగళవారం హైదరాబాద్ లోని ఎంపీ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 21వ తేదీన బల్లేపల్లి లోని నేచర్ వ్యాలీలో జరిగే షూటింగ్ ఆరంభ వేడుకకు తప్పక హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ లక్షలాది మొక్కలు నాటి, వాటి సంరక్షణకు జీవితాన్ని అంకితమిచ్చిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమా అంటే భావితరాలకు స్పూర్తి నింపేలా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## వ్యాస రచన పోటీల లో టాలెంట్ విద్యార్థుల ప్రతిభ



**సత్తుపల్లి నవంబర్04(ప్రజా జ్యోతి )** సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి ముప్పాళ్ళ కావ్య సత్తుపల్లి సమితి స్థాయిలో ద్వితీయ స్థానం బహుమతి సాధించింది. అదేవిధంగా పాఠశాల స్థాయిలో తెలుగు మీడియం నుంచి ముప్పాల కావ్య ప్రథమ బహుమతి, కొట్టె మౌనిష ద్వితీయ బహుమతి, చింతకింద హేమ సుహాసిని తృతీయ బహుమతిని, ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ బహుమతి చిన్నంశెట్టి లాస్య శ్రీ, ద్వితీయ బహుమతి కలవకుంట్ల లక్ష్మీ ప్రసన్న, తృతీయ బహుమతి జక్కంపూడి తన్వీ, హిందీ మీడియం విభాగంలో ప్రథమ బహుమతి షేక్ ఆస్పియా, ద్వితీయ బహుమతి షేక్ హుస్సేన్ బి, తృతీయ బహుమతి షేక్ సుమయ కౌసర్ లు సాధించి సర్టిఫికెట్ , షిల్డ్ లు బహుమతులు పొందినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎన్ని బహుమతులు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు మా పాఠశాలకు రావటం అభినందనీయమని, విద్యతోపాటు నైపుణ్యంతో కలిగిన తెలివితేటలను అందించడం మా పాఠశాల ప్రత్యేకత అని తెలియజేశారు. అనంతరం విజేతలను టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ పులి అరుణ, ఉపాధ్యాయ బృందంఅభినందించి, అభినందనలు తెలియజేశారు.